సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం జయప్రకాశ్

మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా సాగాలి

- నాబార్డు డీడీఎం జయప్రకాశ్
- కేవీకేలో మహిళలకు శిక్షణ

జమ్మికుంట, జనవరి19: చిరు ధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని నాబార్డు డీడీఎం జయప్రకాశ్ మహిళలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నాబార్డు సౌజన్యం.. మైక్రో ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎంఈడీపీ) ఆధ్వర్యంలో 'మహిళలకు చిరుధాన్యాలు-విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ'పై 15రోజుల నైపుణ్యత శిక్షణ కార్యక్రమాన్ని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, కోర్సు ఇన్‌చార్జి ఆలేటి ప్రశాంతి ఏర్పాటు చేయగా, శుక్రవారం తొలిరోజు శిక్షణ కార్యక్రమానికి నాబార్డు డీడీఎం హాజరై మాట్లాడారు. చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని, నేడు ప్రతి వ్యక్తి వాటిని ఆహారంలో సమపాళ్లలో తీసుకుంటున్నారని తెలిపారు. చిరుధాన్యాలతో అనేక రకాల ఆహారాలు తయారు చేయవచ్చని, స్వయం ఉపాధి పొందవచ్చని సూచించారు. తయారు చేసిన ఆహారాలను బ్రాండింగ్, లేబులింగ్ చేసుకుని ఆర్థికంగా ఎదగవచ్చని చెప్పారు. తమిళనాడు రాష్ట్రంలో చిరుధాన్యాల ఉత్పత్తులతో మహిళలు సాధించిన ఆర్థికాభివృద్ధిని వివరించారు. రైతులతో పాటు మహిళలు కూడా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ వెంకటేశ్వర్‌రావు, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రశాంతి సూచించారు. ఫుడ్ ఇండస్ట్రీల ఏర్పాటుకు బ్యాంకులు రుణాలు అందిస్తాయని, అందుకు మహిళలు సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ, వికాస్ బ్యాంకు మేనేజర్లు, ఎన్‌జీవో సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలి

గంగాధర, జనవరి 19: కాచిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామ రైతులు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే, మధురానగర్ చౌరస్తాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా, సానుకూలంగా స్పందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఇక్కడ కళాశాల సిబ్బంది ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాక్లయింటు అగు కుమారి దయ్యాల దేవకల త॥ వీరయ్య వ॥ 19 సం॥లు కురుమపల్లె, షానగర్ (గ్రా),రామడుగు (మం) కరీంనగర్ జిల్లా అను ఆమె శ్రీ నీలం మహేష్ తం॥ మల్లయ్య నాగిరెడ్డిపుర (గ్రా) గంగాధర (మం) కరీంనగర్ జిల్లా అను అతని వద్ద అతనికి చెందిన వ్యవసాయ భూమి సర్వేనెం. 73/B, ఫకీరుపేట గ్రా శివారులోనిది రామడుగు మం॥ కరీంనగర్ జిల్లా నందు విస్తీర్ణం: 37 గుంటల స్థలం కలదు దానిలో నుండి 33 గుంటల వ్యవసాయ భూమిని నాక్లయింటుకు అమ్మమాపగ నాక్లయింటు అందుకు సమ్మతించి తేది: 04-1-2024 రోజున విక్రయ ఒప్పందం వ్రాయించుకొని కొంత నగదు బయానగా ఆయనకు ఇచ్చియున్నారు. దీనిపైన ఎవరికైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరాలు కాని ఉన్నచో క్రింద తెలుపబడిన చిరునామాలో ఈ ప్రకటన వెలువడిన రోజున నుండి (15) రోజులలో సంప్రదించగలరు. ఒక వేళ 15 రోజులలో ఎలాంటి అభ్యంతరాలు కాని, ఆక్షేపణలు గాని రానియో నాయొక్క క్లైయింటు మిగతా మొత్తంను చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోగలదు. ఆ తదుపరి ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని చెల్లనేరవు అని ఈ యొక్క బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. దీనికి సంబంధించిన భూమి యొక్క హద్దులు: తూర్పు: 12 ఫీట్ల రోడ్డు, పడమర: బెల్లాల శ్రీనివాస్, నీలం సుమలత మరియు నీలం చిన మల్లయ్య గారల భూమి, ఉత్తరం: నీలం రాజయ్య గారి భూమి, దక్షిణం: నాక్లయింటుకు అమ్మిన తర్వాత మిగులు భూమి.

సం/- మేకల ఓంప్రకాష్, అడ్వకేట్
భగత్‌నగర్, కరీంనగర్ సెల్: 9000002658

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

EDUCATION

★ Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

CHANGE OF NAME

★ Gandi Srinu, S/o. Rajalingam H.No. 11-53/3, Rudrangi Village & Mandal, Rajanna Sircilla Dist. T.S changed my Name as Gandi Srinivas S/o Gandi Rajalingam.
NTK-317633

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
ప్రకటనల సమాచారం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- జిల్లా అధికారులతో సమీక్ష

మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, జనవరి 19: జిల్లాలో గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆమె సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, గణతంత్ర వేడుకలకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. ప్రొటోకాల్ ఉల్లంఘన జరగకుండా చూసుకోవాలన్నారు. వేడుకల్లో పాల్గొనే వారికి కుర్చీలు, మంచినీరు, తదితర ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్వీప్ అవగాహన కార్యక్రమాలతో పాటు విద్యావ్యవస్థలో కల్పిస్తున్న సౌకర్యాలపై పిల్లలతో లఘు నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఆయా శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇతర కార్యక్రమాల్లో ప్లాస్టిక్ బాటిల్స్ వాడొద్దని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్ కుమార్, కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రాజు, డీఆర్డీవో శ్రీలత, సీపీవో కొమురయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, డీడబ్ల్యూవో సరస్వతి, వైద్యాధికారి లలితాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి, జనవరి 19: అజిమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ నిర్వహించిన జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో రుక్మాపూర్ సైనిక్ పాఠశాల, కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థులు ప్రతిభ చూపి ఇంటర్వ్యూకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ లచ్చయ్య తెలిపారు. ఎంపికైన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను గురుకులాల సెక్రటరీ డా. నవీన్ నికోలస్ అభినందించారు.

ప్రతిభావంతులకు అభినందన

కమాన్‌చౌరస్తా, జనవరి 19: శాతవాహన విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి బానోతు గణేశ్ యూజీసీ -నెట్ (అర్థశాస్త్ర విభాగం)లో ఉత్తీర్ణత సాధించాడు. గణేశ్‌ను ఎస్‌యూ వీసీ ప్రొఫెసర్ మల్లేశ్ సంకశాల, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ జాఫర్ జారీ, డాక్టర్ కోడూరి శ్రీవాణి, రంజిత్‌కుమార్, అజయ్, రాజశేఖర్, సోహెల్, నితీశ్ అభినందించారు.

శంకరపట్నం; కేశవపట్నం పాఠశాలలో మాట్లాడుతున్న సీడీపీవో సబిత

పాఠశాలల్లో స్నేహిత కార్యక్రమం

మానకొండూర్/ జమ్మికుంట/ శంకరపట్నం/ గన్నేరువరం/ చిగురుమామిడి / కరీంనగర్ రూరల్/తిమ్మాపూర్ రూరల్, జనవరి 19: మానకొండూర్, జమ్మికుంట మండలం మాచనపల్లి, కేశవపట్నం, చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి, గన్నేరువరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చదువు ప్రాముఖ్యత, ఇంటర్నెట్‌తో దుష్ఫలితాలు, పోషకాహారం, బాల్యవివాహాలు, లింగ వివక్ష, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో డీఈవో జనార్దన్‌రావు, ఐసీడీఎస్ సీడీపీవో సబిత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, వేణుమాధవ్, శ్రీనివాస్, రేణుకాదేవి, గన్నేరువరం పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ గోపాల్, శ్యాంప్రసాద్, కార్తీక్, ఉపేందర్, వైద్యురాలు మహోన్నత పటేల్, డీడబ్ల్యూవో రోహిణి, డీసీపీవోలు శాంత, అరవింద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, శిరీష, స్రవంతి, కవిత, ఇస్రత్ సుల్తానా, రాజశ్రీ, ఏఎస్ఐ భాస్కరాచారి, ఏఈవోలు శైలజ, లక్ష్మణ్, సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, హెచ్ ఈవో సంజీవరెడ్డి, హెచ్ఎం సుభాష్, హెల్త్ సూపర్‌వైజర్ అనిల్‌కుమార్, ఏఎన్ఎం శ్రీవాణి, ఐకేపీ వీవోఏలు శారద, కరుణ, ఉల్లంపల్లి సర్పంచ్ మమత, ఎంపీహెచ్ఏ సావిత్రి, శివరంజని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్, తిమ్మాపూర్‌లోని కస్తూర్బాలో జరిగిన కార్యక్రమంలో జీసీడీవో కృపారాణి, ప్రధానోపాధ్యాయుడు రవీందర్, డాక్టర్ శ్రీకాంత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, తిమ్మాపూర్ ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, షిటీం ఏఎస్ఐ రాజమణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ టూ అయోధ్య

- సైకిల్ యాత్రగా తరలిన యువకులు

కరీంనగర్‌లో సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న ఎంపీ బండి సంజయ్

విద్యానగర్, జనవరి 19: అయోధ్యలో ఈనెల 22న నిర్వహించే బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కరీంనగర్‌కు చెందిన యువకులు మంగ వంశీకృష్ణ, ఆదిత్య శుక్రవారం సైకిల్ యాత్రగా తరలివెళ్లారు. కాగా, సైకిల్‌యాత్రను ఎంపీ బండి సంజయ్ ప్రారంభించారు.

రామాలయ పరిసరాలను శుభ్రం చేసిన 'బండి'

ఇల్లందకుంట, జనవరి 19: స్వచ్ఛత అభ్యాన్ (ఆలయాల స్వచ్ఛత కార్యక్రమం)లో భాగంగా శుక్రవారం ఇల్లందకుంటలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ శుభ్రం చేశారు. ముందుగా దేవాలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, ఈవో సుధాకర్ పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఇక్కడ బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు సంపత్‌రావు, రాజుందర్, శ్రీనివాస్, నర్సింహారావు ఉన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలి

కమాన్‌చౌరస్తా, జనవరి 19: అయోధ్యలో ఈనెల 22న బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ఆలయాల్లో భజన, పారాయణం, ప్రత్యేక పూజలు చేయాలని వీహెచ్‌పీ రాష్ట్ర ప్రముఖ్ కోమాళ్ల రాజేందర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. నగరంలోని వీహెచ్‌పీ కార్యాలయంలో శుక్రవారం పట్టణాధ్యక్షుడు ఎనుగర్తి రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్ రూరల్, జనవరి 19: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎల్ఎండీ కాలనీలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, యూనిట్ అధ్యక్షుడు పోలు కిషన్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, ఎల్ఎండీ యూనిట్ కార్యదర్శి అంబటి నాగరాజు, యూనిట్ ప్రతినిధులు హరికిషన్, వొంటెల రవీందర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, పుప్పాల అశోక్ రెడ్డి, వొంటెల వెంకట్ రెడ్డి, రాజేశ్, హర్మీందర్ సింగ్, సుమంత్, రాఘవ రెడ్డి, పవన్, అజగర్, రామస్వామి, ఎన్టీపీఏలు వెంకటేశ్వర రావు, లక్ష్మణ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజయ్య, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో

తెలంగాణచౌక్, జనవరి 19: జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను నగరంలోని జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో శుక్రవారం జిల్లా పశువైద్యాధికారి నరేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ సురేశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు కొమురయ్య, నాయకులు నర్సయ్య, రవి, ఆంజనేయులు, శ్రీహరి, తిరుపతి పాల్గొన్నారు.

21 వాకర్స్ ఆటల పోటీలు

హుజూరాబాద్ టౌన్ జనవరి 19: హుజూరాబాద్ వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21 ఉదయం 6 గంటల నుంచి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేముల గోవర్ధన్, సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాకింగ్, రన్నింగ్, షాట్‌పుట్, టగ్‌ఆఫ్‌వార్ పోటీలను పురుషులు, మహిళలకు వయసుల వారీగా వేర్వేరుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సభ్యత్వం కలిగిన ప్రతి వాకర్ పాల్గొనాలని కోరారు.

గ్రూప్స్ శిక్షణ దరఖాస్తులకు నేడే ఆఖరు

కమాన్‌చౌరస్తా, జనవరి 19: కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-1, 2, 3, 4 పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణకు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభ్యర్థులు వెబ్‌సైట్ bcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 0878-2268686 లేదా బీసీ స్టడీ సర్కిల్ భవనంలో సంప్రదించాలని సూచించారు.

అట్టహాసంగా చదరంగ పోటీలు

కొత్తపల్లి, జనవరి 19: జిల్లా కేంద్రంలోని వైశ్యభవన్‌లో విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి అంతర్జాతీయ 1600 ఫీడే రేటింగ్ చదరంగ పోటీలను శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చదరంగ క్రీడాకారుడు విశ్వనాథ్ మాట్లాడుతూ, మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో 13 రాష్ట్రాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్బిటర్ సంజయ్, టోర్నమెంట్ కన్వీనర్ అంతగిరి రాజేంద్రప్రసాద్, అకాడమీ కోచ్ కొప్పర్తి శివయ్య, జగన్ పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

తెలంగాణచౌక్, జనవరి 19: కేంద్రంలో బీజేపీని గద్దె దించేందుకు కార్మికులు, కర్షకులు పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్ పిలుపు నిచ్చారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయం (ముకుందలాల్ మిశ్రా భవనం)లో శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు అజయ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి కార్మిక, కర్షకుల హక్కులను కాలరాస్తున్నదని మండిపడ్డారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కమిటీ సభ్యులు రవి, శ్రీలత పాల్గొన్నారు.

అర్హులందరితో ఓటరుగా నమోదు చేయించాలి

కలెక్టరేట్, జనవరి 19: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరితో ఓటరుగా నమోదు చేయించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. ఓటరు ధ్రువీకరణ, ఓటరు జాబితా తయారీ, తదితర అంశాలపై శుక్రవారం ఆయన ఆయా జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ, ఓటరు నమోదుకు జనవరి 1, 2024ను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఓటరు నమోదు దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. ఓటరు జాబితాపై ఈనెల 22 వరకు అభ్యంతరాలు స్వీకరించి, ఫిబ్రవరి 2లోగా పరిష్కరించాలన్నారు. వచ్చే నెల 8న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆదేశించారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, శని, ఆదివారం నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్‌వో పవన్‌కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రాజు, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి

కొత్తపల్లి, జనవరి 19: జిల్లా క్రికెట్ క్రీడాకారులు రంజీ, భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి సూచించారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియం, ఎస్సారార్ మైదానంలో నిర్వహిస్తున్న యూనిటీ కప్-2024 క్రికెట్ లీగ్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం ఆయన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ, ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని హెచ్‌సీఏ, బీసీసీఐలను కోరనున్నట్లు తెలిపారు. కరీంనగర్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి పుల్లమల్ల ప్రసాద్, సుల్తానాబాద్ క్రికెట్ క్లబ్ కార్యదర్శి సిలివేరి మహేందర్, కోచ్ కన్నన్, నిర్వాహకులు సురేశ్, మహర్షి, రాజు పాల్గొన్నారు.

ఆర్వీన్‌ట్రీలో వార్షిక స్పోర్ట్స్ మీట్

కొత్తపల్లి, జనవరి 19: భగత్‌నగర్‌లోని ఆర్వీన్ ట్రీ పాఠశాలలో శుక్రవారం 2023-24 వార్షిక స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ రమణారావు, కరస్పాండెంట్ విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా కరీంనగర్ ఏసీపీ ప్రతాప్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

విద్యానగర్, జనవరి 19: భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్‌లో ప్రతిమ హాస్పిటల్, లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా ఆదివారం ఉచిత సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రతిమ దవాఖాన అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ వెంకటేశ్, లయన్ హెచ్ రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఇందులో స్కానింగ్, ఈసీజీ, టుడీ ఈకో పరీక్షలు చేస్తారని తెలిపారు.

మసీదు ప్రారంభం

తిమ్మాపూర్ రూరల్, జనవరి 19: నర్సింగాపూర్‌లో నిర్మించిన మసీదును శుక్రవారం సర్పంచ్ తోట మమత-మధు ప్రారంభించారు. మొత్తం రూ. 3 లక్షల 70 వేలతో మసీదు నిర్మాణం చేపట్టగా, ఇందులో సర్పంచ్ రూ. 2.70 లక్షలు, మైనార్టీ కమిటీ రూ. లక్ష అందించినట్లు మైనార్టీ సంఘం నాయకులు తెలిపారు.

కార్పొరేటర్ కుల సర్టిఫికెట్ రద్దు

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

కార్పొరేషన్, జనవరి 19: నగరంలోని 6వ డివిజన్ కార్పొరేటర్ కోల మాలతి కుల (బీసీ) సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో 6వ డివిజన్ బీసీకి కేటాయించగా కోల మాలతి బీసీ సర్టిఫికెట్‌తో బరిలో నిలిచి గెలిచారు. అయితే, ఆమె బీసీ కాదని సాదవేని వినయ్ అనే వ్యక్తి గతంలో ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు జిల్లా అధికారులు విచారణ చేపట్టి నివేదిక అందించారు. దీంతో అప్పటి కలెక్టర్ శశాంక.. మాలతి బీసీ కాదని నిర్ధారణ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దీనిపై రాష్ట్ర బీసీ మంత్రిత్వ శాఖ స్టే విధించింది. ఈ స్టేపై మరోసారి వినయ్ కోర్టును ఆశ్రయించారు. కాగా, నివేదికను పరిశీలించిన కలెక్టర్ పమేలా సత్పతి కార్పొరేటర్ కోల మాలతి బీసీ కుల సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

మూడేళ్లకే నూరేళ్లు

- పాముకాటుతో బాలుడి మృతి

సోహన్స్ (ఫైల్)

మానకొండూర్, జనవరి 19: పాముకాటుతో ఓ బాలుడు మృతి చెందిన ఘటన శుక్రవారం మానకొండూర్‌లో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మానకొండూర్‌కు చెందిన ఇస్కుల్ల నవీన్-అనూష దంపతుల కుమారుడు సోహన్స్ (3) మధ్యాహ్నం ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా ఓ విషసర్పం కాటు వేసింది. కుటుంబ సభ్యులు ఎవరూ గమనించలేదు. కొద్ది సేపటి తర్వాత ఏడుస్తుండడంతో కుటుంబ సభ్యులు బాబు కాలును చూడగా రక్తం కారుతూ కనిపించగా, పాము కరచినట్లు గుర్తించారు. చికిత్స కోసం బాలుడిని కరీంనగర్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ఒక్కగానొక్క కుమారుడు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. బాబు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కూలిపనికి వెళ్లి మృత్యుఒడికి

వీణవంక, జనవరి 19: పొట్టకూటి కోసం కూలిపనికి వెళ్లిన దుకిరె రాజు (32) అనే యువకుడు ప్రమాదవశాత్తు మృతిచెందిన ఘటన హిమ్మత్‌నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్